క్లుప్తంగా

ఏపీఈడబ్ల్యూడీసీ ఈఈగా మూర్తి



శ్రీకాకుళం : ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్సీ కార్పొరేషన్) ఇన్‌చార్జి ఈఈగా డీవీఎన్ మూర్తిని నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇక్కడ ఇదివరకు ఈఈగా పనిచేసిన భాస్కరరావు జూన్ 30న పదవీ విరమణ చేయడంతో ఆ స్థానంలో మూర్తిని ఇన్‌చార్జిగా నియమించారు. ప్రస్తుతం ఈయన టెక్కలి డీఈఈగా పనిచేస్తున్నారు. శ్రీకాకుళంతో పాటు విజయనగరం ఈఈగా కూడా వ్యవహరిస్తారు.

బడుగుల ఆశాజ్యోతి వంగవీటి



రంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: బడుగు, బలహీన వర్గాలకు వంగవీటి మోహనరంగా ఆశాజ్యోతి వంటివారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం వంగవీటి జయంతి సందర్భంగా లావేరులోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలక్రిష్ణ, వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు, లావేరు–2 ఎంపీటీసీ సభ్యుడు ఇనపకుర్తి సతీష్, పాతకుంకాం సర్పంచ్ శటికం వెంకటరమణ, నాయకులు లంకలపల్లి ప్రసాద్, పాశపు ముకుందరావు, లంకలపల్లి గోపి పాల్గొన్నారు.

జగనన్న సురక్షపై సమీక్ష



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులకు కావాల్సిన ధ్రువ పత్రాలను ఇంటి వద్దకే చేరుస్తున్నామని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జగనన్న సురక్షపై సమీక్షించారు. ఈ నెల 7న గెద్దకంచరాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎంఎల్ఏ గొర్లె కిరణ్‌కుమార్ నిర్వహిస్తారన్నారు. సమావేశంలో మండల వ్యవసాయసలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, నారాయణరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

బుధవారం ఉదయం పాలఖండ్యాం, టంకాల దిగ్గువలస గ్రామ సచివాలయాల్లో నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ హాజరవుతారని వెంకటరమణ తెలిపారు.

దళారీ వ్యవస్థకు చెక్

- అవినీతికి ఆస్కారం లేనిపాలన
- రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు



గార: మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు



శ్రీకాకుళం రూరల్: లబ్ధిదారులకు రేషన్ కార్డు అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దళారీ వ్యవస్థకు చెక్ పడిందని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అవినీతికి ఆస్కారం లేని పాలన చేస్తున్నారన్నారు. నిస్సహాయులకు అండగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. శ్రీకాకుళం నగరంలో హడ్కోకాలనీ పార్క్‌లో హడ్కోకాలనీ, శాంతినగర్‌కాలనీ, రిమ్స్‌రోడ్డు, రెల్లవీధి సచివాలయాల పరిధిలో మంగళవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగేళ్లుగా సీఎం జగనన్న అందిస్తున్న సుపరిపాలన ఏ విధంగా ఉందో తెలుసుకునేందుకు, వ్యక్తిగత, సామాజిక సమస్యల నివృత్తికి, పరిష్కారానికి పనిచేసేందుకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు ఆలస్యంగా అవుతాయన్న అపోహల్ని తొలగించేందుకు జగన్ సర్కారు తీవ్రంగా కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే అధికారులను అప్రమత్తం చేస్తూ పని చేయిస్తోందని, వలంటీర్లు, గృహ సారథులు, గ్రామ సచివాలయ కోఆర్డినేటర్ల సాయంతో ఇంటింటి సర్వేను నిర్వహిస్తోందన్నార. ప్రజలు ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని కోరారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాల లబ్ధిదారులందరినీ కలుస్తామన్నారు. ప్రజలకు ఇంత మంచి జరుగుతున్నా ఓర్వలేని టీడీపీ అనుకూల మీడియా ప్రభుత్వం తప్పు చేస్తున్నట్టు చూపిస్తుండడం తగదన్నారు. విపక్ష నేత చంద్రబాబు అడ్డగోలుగా డబ్బులు దోచుకుని పనులు చేయకుండా రాష్ట్రాన్ని ఏవిధంగానూ అభివృద్ధి చేయలేదని విమర్శించారు.

లంచాల్లేని ప్రభుత్వం

అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నా ఒక్కరైనా నయా పైసా లంచం అడిగిన.... ఇచ్చిన దాఖలాలు లేవని మంత్రి ధర్మాన అన్నారు. 2.3 లక్షల కోట్ల రూపాయలను డీబీటీ పద్ధతిలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసినట్టు చెప్పారు. రూ.500 కోట్లు వెచ్చించి 12,000 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు. నాడు–నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. రిమ్స్ ఆస్పత్రిలో 900 పడకలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. రూ. 40 కోట్లతో పట్టణంలోని అని ప్రాంతాలకు మంచినీటిని అందిస్తున్నామన్నారు.

అవినీతి లేని పాలన

అవినీతిలేని పాలన సాగిస్తున్నామని మంత్రి చెప్పారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98 శాతం అమలు చేశామన్నారు. పథకాల అమల్లో భాగంగా మీ ఇంటి మేడపై ఏ పార్టీ జెండా కట్టారో అన్నది చూడలేదన్నారు. అర్హులందరికీ పథకాలను వర్తింపజేశామన్నారు. విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు తీసుకొచ్చిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. ఈ సందర్భంగా పలువురికి ఉచితంగా పలు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో బి.శాంతి, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు సాదు వైకుంఠరావు, డాక్టర్ పైడి మహేశ్వరరావు, కోణార్క్ శ్రీనివాసరావు, చల్ల శ్రీనివాసరావు, ఆబోతుల రామ్మోహన్‌రావు, పండరి నాథ్, చిట్టి రవి, ఆలుగుబెల్లి నాగభూషణరావు, చిట్టి రవికుమార్, రఫీ, ఎండ రమేష్, టంకాల బాలకృష్ణ, మోహన్, వానపల్లి రమేష్, గంగాధర్ పాల్గొన్నారు.

ఏఒక్కరూ అనర్హులుగా ఉండకూడదు



లావేరు: కొత్తకోటలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: జగనన్న సురక్షలో అందించే సేవలపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

గార: ఏఒక్కరూ అనర్హులుగా మిగిలిపోకూడదనే ఉద్దేశంతోనే 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రారంభించామని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఎంపీపీ గొండు రఘురామ్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం, శాలిహుండం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా పలు రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నామన్నారు. వలంటీర్లు తాళం వేసి ఉన్న ఇళ్లను సైతం సందర్శించి సంబంధిత కుటుంబంతో మాట్లాడి వారి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రామచంద్రాపురంలో రూ. 12 కోట్లను పలు పథకాల కింద అందించినట్టు చెప్పారు. డ్వామా పీడీ జీవీ చిట్టిరాజు మాట్లాడుతూ.. కనీస సమయం పాటిస్తే రూ. 272లు వేతనం పొందవచ్చన్నారు. మండల ప్రత్యేకాధికారి ఆర్‌వీవీ ప్రసాదరావు మాట్లాడుతూ.. ఉద్యానవన శాఖ పథకాలను వివరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు రుప్ప శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కొయ్యాన నాగభూషణం, ముంజేటి కృష్ణమూర్తి, పీస గోపి, బరాటం శ్రీధర్, మార్పు పృథ్వీరాజ్, జల్లు గౌరిపతినాయుడు, ఊట అప్పలనాయుడు, కోట రామారావు, ఎంపీడీవో సంజీవ రమణయ్య, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్‌జీవీ ప్రసాదరావు పాల్గొన్నారు.

ప్రేమాభిమానాలు పొందాలి

శ్రీకాకుళం రూరల్: పేద ప్రజలు ప్రేమాభిమానాలు పొందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పొన్నాం గ్రామంలో స్థానిక సర్పంచ్ నీలంశెట్టి రామక్రిష్ణ, ఎంపీటీసీ సభ్యుడు రావాడ ధరణిమోహన్ అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేవలం పొన్నాం పంచాయతీ పరిధిలో ఒకేరోజులో ప్రభుత్వం అందించిన 11 సేవలకు సంబంధించిన 700 సర్టిఫికెట్లను అందించడం శుభపరిణామన్నారు. ఈ ప్రభుత్వం మాటలది కాదని.. పని చేసి చూపించే చేతల ప్రభుత్వమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి రూ.12 వేల కోట్లు ఖర్చుపెట్టి ఇంటి స్థలాలు అందించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, జిల్లా పంచాయతీ రాజ్ విభాగపు అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, ఎంపీపీ అంబటి నిర్మల, ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్టి జనార్దన్‌రావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండుకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు బోర చిన్నంనాయుడు, బైరి రామారావు, బొడ్డేపల్లి పద్మజ, తహసీల్దార్ ఎస్.వెంకట్రావు, వీఆర్వో గణేష్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి మేలు:– ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

లావేరు: ప్రతి కుటుంబానికి మరింత మేలు చేయాలనే ఉద్దేశంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. కొత్తకోట, కేశవరాయునిపాలెం సచివాలయావద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురుకి వివిధ రకాల సేవల సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ లుట్ట అమ్మాజమ్మ, తహసీల్దార్ ఎస్.దిలీప్‌చక్రవర్తి, ఎంపీడీవో కె.సురేష్‌కుమార్, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు రొక్కం బాలకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతన్నాయుడు, వైస్ ఎంపీపీలు లుకలాపు శ్రీనివాసరావు, అలుపున రమణమ్మ, జేసీఎస్ మండల ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ వి.విశ్వేశ్వరరావు, డీటీ మూర్తి, ఎంఈవో ఎల్.ఈశ్వరరావు, కార్యదర్శి మురళీ, సర్పంచ్‌లు శాంతాటి భాస్కరరావు, యాగాటి వెంకాయమ్మ, నాయకులు గుమ్మడి దుర్గారావు, అలుపున నారాయణరెడ్డి, యాగాటి ఆదినారాయణ, మేడబోయిన శ్రీనివాసరావు, లుట్ట ఎల్లయ్య, లింగాల రామప్పడు, నాయని వెంకటేష్, కందివలస సూరిబాబు, సోషల్ మీడియా మండల కో కన్వీనర్ సుంకరి రాహుల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం

ఎచ్చెర్ల క్యాంపస్: జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అజ్జరాం, పొన్నాడ గ్రామాల్లో నిర్వహించారు. సాంకేతిక సమస్యలు ఉన్న వాటిపై సచివాలయ ఉద్యోగులు దృష్టి పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, సర్పంచ్‌లు బోర స్రవంతి, నేతింటి యమున, ఎంపీటీసీ సభ్యులు బోర గోవింద, అల్లు తులసమ్మ, పప్పల రాజేశ్వరి పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

రణస్థలం: అర్హులైన లబ్ధిదారులందరికీ జగనన్న సురక్ష పథకం ద్వారా సంక్షేమ పథకాలు క్షణాల్లో అందజేస్తున్నట్టు ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. సీహెచ్ రాజాం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 11 సేవలు సత్వరమే అందుతున్నాయన్నారు. మండల ప్రత్యేకాధికారి బి.హెచ్.దుర్గారావు, ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైఎస్సార్‌సీపీ నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి బుజంగరావు, మైలపల్లి కామరాజు, కంబపు నర్సింహులు రెడ్డి, అల్ల రవికుమార్, కొంతాల లక్ష్మణరెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన

- ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్:

రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన కొనసాగుతోందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. ఎస్ఎం పురం గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో మంగళవారం ఉదయం, సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ఆరా తీశారు. రేషన్‌కార్డు వారీగా ప్రభుత్వ పథకాలు వర్తించిన వారికి బ్రోచర్లు అందజేశారు.కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు కేవీవీ సత్యనారాయణ, నక్క కృష్ణమూర్తి, గంగాధర సింహాచలం, స్థానిక సర్పంచ్ కోన సూర్యారావు, ఎంపీటీసీలు కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ, పీఆర్ ఏఈ సూర్యచంద్ర, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దివ్య, వెలుగు ఏపీఎం రామ్మూర్తి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో శోభాదేవి పాల్గొన్నారు.



సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

రణస్థలం:

పైడిభీమవరం పారిశ్రామికవాడలోని పరిశ్రమల యాజమాన్యాలు అర్హత కలిగిన ఎచ్చెర్ల నియోజకవర్గంలోని స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పైడిభీమవరం అరబిందో పరిశ్రమలో పారిశ్రామికవాడలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య ప్రధానంగా ఉందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి వెళ్లే సమయంలో నిరుద్యోగ యువత పైడిభీమవరం పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నారని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పినట్లు స్థానిక పరిశ్రమలో 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉన్నా ఆ దిశగా యాజమాన్యాలు స్పందించడం లేదన్నారు. అర్హులకు తమ విజ్ఞప్తి మేరకు ఉద్యోగాలు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో శ్రేయాస్ పరిశ్రమ ప్రతినిధి గోపాల క్రిష్ణారెడ్డి, రెడ్డీస్ ల్యాబొరేటరీ హెచ్ఆర్ దీపక్, ఏవోఎల్ ప్రతినిధి నగేష్, కృష్ణమోహన్, ఆపర్ణ కాంట్రాక్టర్ ప్రతినిధి గణపతి, నాయుడు, సరాక పరిశ్రమ హెచ్ఆర్ బ్రమ్మారెడ్డి ఉన్నారు.



పరిశ్రమల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

నలుగురు జూదగాళ్లపై కేసు

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని వాంబేకాలనీలో పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ ఎస్ఐ బలివాడ గణేష్ మంగళవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 8070 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు.

రక్తదానం మహాదానం



రక్తదాతలు, రవికుమార్‌తో ఏఎస్పీ విఠలేశ్వరరావు

శ్రీకాకుళం అర్బన్: రక్తదానం మహాదానమని జిల్లా అడిషనల్ ఎస్పీ (క్రైమ్) విఠలేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ పుట్టిన రోజు సందర్భంగా నగరంలోని లయన్స్ బ్లడ్ బ్యాంక్‌లో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. దీన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎస్పీ ప్రారంభించారు. నిర్వాహకులను అభినందించారు. క్లబ్ జిల్లా అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, పి.యోజిత, రోషిని తదితరులు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక రామకృష్ణా థియేటర్ ఎదురుగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మగటపల్లి శాంతా కుట్టు శిక్షణ కేంద్రంలో మంగళవారం మహిళల కోసం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మహిళా విభాగం శ్రీకాకుళం చాప్టర్ ప్రతినిధులు దీన్ని నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, వికాస తరంగిణి ప్రతినిధులు ఎం.ఉషశ్రీ, ఎస్.శకుంతల పాల్గొన్నారు.

దగ్గుబాటి నియామకంపై హర్షం

శ్రీకాకుళం న్యూకాలనీ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా దగ్గుబాటు పురంధేశ్వరి నియామకంపై ఆ పార్టీకి చెందిన జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసినవారిలో ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి, జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు తదితరులున్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం నగరానికి చెందిన పేద ఆర్యవైశ్య విద్యార్థిని గ్రంధి సాద్విక ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో 470కి గాను 457 మార్కులు తెచుకుంది. దీంతో ద్వితీయ సంవత్సరం విద్యకు సహకరించే విధంగా రూ. 8 వేలను ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు సమకూర్చారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాన్ని స్థానిక అవోపా కల్యాణ మండపంలో మంగళవారం జిల్లా ఆర్య సంఘం శ్రీకాకుళం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థిని తల్లికి నగదు ప్రోత్సాహాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మండవిల్లి స్వామి శ్రీనివాస్ గుప్తా, కార్యదర్శి కాపుగంటి సంతోష్, కోశాధికారి నగేష్, అరసవిల్లి దేవస్థానం పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి, పట్టణ అవోపా అధ్యక్షుడు బలభద్రుని సత్య, కార్యదర్శి పేర్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోరాటయోధుడు అల్లూరి

- ఊరూరా సీతారామరాజు జయంతి వేడుకలు

దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటం చేసిన పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు అని వక్తలు కొనియాడారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అల్లూరి 125వ జయంతి వేడుకలను ఊరూరా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



శ్రీకాకుళం పాతబస్టాండ్: అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న డీఆర్‌డీఏపీడీ విద్యాసాగర్



శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్ కాలనీ న్యూసెంట్రల్ స్కూల్‌లో అల్లూరి చిత్రపటానికి నివాళ్లర్పిస్తున్న ప్రిన్సిపాల్ బి.మల్లేశ్వరరావు, డైరెక్టర్లు పి.శ్రీకాంత్, శ్రీదేవి



శ్రీకాకుళం అర్బన్: అల్లూరి చిత్రపటానికి పూలమాల వేస్తున్న జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్‌రాజు తదితరులు



జి.సిగడాం: కేజీబీవీలో అల్లూరి చిత్రపటానికి ఉపాధ్యాయుల నివాళులు



ఎచ్చెర్ల క్యాంపస్: బహుమతులతో ధర్మవరం పాఠశాల టెన్త్ టాపర్లు



శ్రీకాకుళం న్యూకాలనీ: అల్లూరి జీవిత విశేషాలను వివరిస్తున్న శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరాములు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ సురేఖ



శ్రీకాకుళం కల్చరల్: అల్లూరికి నివాళులర్పిస్తున్న నీలమ్మకాలనీ యూత్



లావేరు: అదపాకలో మాట్లాడుతున్న జేవీవీ ప్రతినిధి గిరిధర్



శ్రీకాకుళం: సీతారామరాజు చిత్రపటానికి పూలదండ వేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం పాతబస్టాండ్: అల్లూరికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు